ప్రజల మాట ప్రగతి బాట

# ఖానాపూర్ నియోజకవర్గం



దస్తురాబాద్ : రేవోజిపేటలో ప్రచారం నిర్వహిస్తున్న యువకులు



ఉట్నూర్ రూరల్ : హస్నాపూర్‌లో ఎడ్లబండి పైవెళ్తున్న రైతును ఓటు అభ్యర్థిస్తున్న నేతలు



ఉట్నూర్‌రూరల్ : దంతన్‌పెల్లి గ్రామంలో ప్రచారం చేస్తున్న నాయకులు

## అభివృద్ధిని చూసి ఓటెయ్యండి

- మీ బిడ్డగా ఆశీర్వదించాలి..
- ప్రతి కార్యకర్తకూ అండగా ఉంటా
- ఆత్మీయ సమ్మేళనాల్లో భూక్యా జాన్సన్ నాయక్
- బీఆర్ఎస్‌లో పెద్ద ఎత్తున చేరికలు



పెంబి : కండువా కప్పి దేశరాజు శ్రీనివాస్‌ను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న జాన్సన్ నాయక్



ఖానాపూర్‌టౌన్ : శాంతినగర్‌లో మాట్లాడుతున్న జాన్సన్ నాయక్

ఖానాపూర్ టౌన్, నవంబర్ 5 : రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ పార్టీకి ఓటేయ్యాలని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్ పేర్కొన్నారు. మంగళవారం మస్కాపూర్‌లోని ఎల్ఆర్ ఫంక్షన్ హాల్‌లో మండల బీఆర్ఎస్ పార్టీ అత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోతో సామాన్యులకు మేలు కలుగుతుందని పేర్కొన్నారు. అందరు కలిసి కట్టుగా బీఆర్ఎస్ గెలుపు కోసం కృషి చేయాలన్నారు. తెలంగాణలోనే ఖానాపూర్‌ను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానన్నారు. కాగా శాంతినగర్ కాలనీలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్ ప్రారంభించారు. శాంతినగర్ కాలనీకి వచ్చిన జాన్సన్ నాయక్‌కు మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఆయా చోట్ల మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్, వైస్ చైర్మన్ ఖలీల్, ఎంపీపీ మోహిద్, పెంబి జడ్పీటీసీ జానుబాయి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాళ్లపల్లి రాజ గంగన్న, మాజీ జడ్పీటీసీ రాము నాయక్, కొక్కుల ప్రదీప్, కొండాడి నాగేందర్ రావు, లాండెరి రమేశ్, అంకం నాగరాజు, ఎడ్ల రాజేందర్, కౌట మహేశ్, కరిపె శ్రీనివాస్, అంగార్ నవీన్, కల్వకుంట్ల నారాయణ, శనిగారపు శ్రావణ్, అకుల వెంకగౌడ్, రాథోడ్ రామునాయక్, సక్కారం శ్రీనివాస్, పుప్పాల గజేందర్, అమంద శ్రీను, ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, కొక్కుల ప్రదీప్, పాల సంతోష్, బలగం రమేశ్, బక్కశెట్టి అశోక్, భూసి నరేందర్, కొడిమ్యాల వీరేశ్, సాడిగె ప్రసాద్, సల్ల వంశీ తదితరులు పాల్గొన్నారు.

### ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తా

పెంబి, నవంబర్ 5 : ఎమ్మెల్యేగా తనను భారీ మెజార్టీతో గెలిపించండి.. నియోజకవర్గ అభి వృద్ధికి నిరంతరం కృషి చేస్తానని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్ పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసేలా బూత్ స్థాయిలో ప్రచారం చేసి భారీ మెజార్టీ వచ్చేలా చూడాలని సూచించారు.

### బీఆర్ఎస్‌లో బీజేపీ నాయకుల చేరిక

బీజేపీ బీసీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి దేశరాజు శ్రీనివాస్‌తో పాటు 15 మంది యువకులు మండల కేంద్రంలో బీఆర్ఎస్ అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్ లోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సల్లా నరేందర్‌రెడ్డి, జడ్పీటీసీ జానుబాయి, వైస్ ఎంపీపీ గంగారెడ్డి, రైతు బంధు సమితి మండల కన్వీనర్ టీకాజీ, సర్పంచ్‌లు పూర్ణ చందర్ గౌడ్, సుధాకర్, మహేందర్, రాజు, నాయకులు బడుగు మల్లేశ్, ధర్మేం దర్, గాండ్లగ్ల శంకర్, సుతారి రమేశ్, మహేందర్, విలాస్ పాల్గొన్నారు.

### కన్నాపూర్‌లో..

కడెం, నవంబర్ 5 : కన్నాపూర్ గ్రామానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే అభ్యర్థి భుక్యా జాన్సన్‌నాయక్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు అభివృద్ధి సంక్షేమానికే పట్టం కడుతారని అన్నారు. పార్టీలో చేరిన వారిలో భూత్కూర్ మల్లేశ్, బాస నరేశ్, సిరికొండ గంగాధర్, సతీశ్, మహేశ్, దానవేణి రాజేందర్, పిల్లి నాగరాజు, అంగిరేకుల మధుకర్, మణి, కొమిరే గంగాధర్, శనిగారపు లక్ష్మీరాజం, బైరి అంజన్న, రాజన్న ఉన్నారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జొన్నల చంద్రశేఖర్, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు నల్ల జీవన్‌రెడ్డి, నాయకులు గొల్లపెల్లి కరుణాకర్, ముల్కల్ల రమేశ్, దాసండ్ల లక్ష్మీనారాయణ, దాసండ్ల కిషన్, తుమ్మల చంద్రయ్య,తదితరులు పాల్గొన్నారు.

### చెన్నూర్‌లో..

దస్తురాబాద్, నవంబర్ 5 : చెన్నూర్ గ్రామానికి మండల బీజేపీ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎంబడి మల్లేశ్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా భూక్యా జాన్సన్ నాయక్ అతడికి పార్టీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎంపీపీ సింగరి కిషన్, వైస్ ఎంపీపీ భూక్యా రాజు నాయక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ముడికే ఐలయ్య యాదవ్, అర్గుల రాజనర్సయ్య, నాయకులు రామడుగు రామేశ్ రావు, సంతపూరి శ్రీనివాస్, బాదం లక్ష్మీరాజం, లోక శరత్ రెడ్డి, దాసరి సుధాకర్, లాసేట్టి శ్రీనివాస్, గంగయ్య, బొమ్మెన గోపి, అల్లాటి రాజేందర్, నన్న రాజు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

### యువకుల ప్రచారం

దస్తురాబాద్, నవంబర్ 5 : బీఆర్ఎస్ పార్టీకి మద్దతుగా యువకులు ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బొమ్మెన గోపి, వంగాల సాయి, యువకులు,తదితరులు పాల్గొన్నారు.

### ఉట్నూర్ మండలంలో..

ఉట్నూర్ రూరల్, నవంబర్ 5 : రామగూడ గ్రామంలో ఏఎంసీ చైర్మన్ శ్రీరాం జాదవ్, వైస్ ఎంపీపీ దావులే బాలాజీ, బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేశ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కందుకూరి రమేశ్ నాయకులతో కలిసి ముమ్మర ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. నవోదయ నగర్ గ్రామంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మర్సుకోల తిరుపతి నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. దంతన్‌పెల్లి గ్రామంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దాసండ్ల ప్రభాకర్ ప్రచారం చేశారు. దేవనగర్ గ్రామంలో మాజీ ఎంపీటీసీ సలీం బీఆర్ఎస్ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు రషీద్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి సెడ్మకి సీతారం, సల్గర్ రవీందర్, మర్సుకోల సరస్వతీ, సర్పం చ్ భూమన్న, ఉప సర్పంచ్ కోల సత్తన్న, భక్తు రాజన్న, రాజమణి, రంజనాబాయి, భూమన్న, సిడాం సోనేరావు, బలవంత్, ముంజం అనుదీప్, కేశవ్, గంగేశ్వర్, ఆశన్న, పోసక్క, బబిత, దూట మహేందర్, సాజిత్ సిద్ధికి, గంగరాజు, అజయ్, నవీన్, రజాక్, ఏసు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

### వినూత్న ప్రచారం

ఉట్నూర్ రూరల్, నవంబర్ 5 : దంతన్‌పెల్లి గ్రామంలో ఎంపీపీ పంద్ర జైవంత్‌రావు హోటల్ పూరీలు చేస్తూ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. హస్నాపూర్ గ్రామంలో ఎడ్ల బండిపై చేనుకు వెళ్తున్న రైతును కలిసి కారుగుర్తకు ఓటువేయాలని నాయకులు వివరించారు. నవోదయ నగర్‌లో బీఆర్ఎస్ నాయకురాలు మర్సుకోల సరస్వతీ చిన్నారులతో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు.

## యాదవ సంఘం నూతన కార్యవర్గం



నియోజకవర్గ యాదవ సంఘం నూతన కార్యవర్గం

కడెం, నవంబర్ 5: యాదవ సంఘం నియోజకవర్గ కార్యవర్గాన్ని ఆదివారం కడెంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎట్టం దేవన్న, ప్రధాన కార్యదర్శిగా రాపల్లి రవి, ఉపాధ్యక్షులుగా గోట్ల రాజేశ్‌యాదవ్, కాశవేణి శ్రీనివాస్, కోశాధికారిగా భరత్, గౌరవ అధ్యక్షుడిగా తోట్ల రాజమౌళి, లోక్రే మనోహర్, సహాయ కార్యదర్శిగా సూర్యకాంత్‌యాదవ్, కార్యవర్గ సభ్యులుగా దాసరి కృష్ణమూర్తి యాదవ్, రాజమల్లయ్య, పులివేణి సత్యనారాయణ ఎన్నికయ్యారు. అఖిల భారత యాదవ సంఘం రాష్ట్ర కన్వీనర్ జక్కుల నవీన్, పోషన్న, సంఘు శ్రీనివాస్, ఎర్రన్న, సంఘు చిన్న గంగన్న, ఆవుల రాజన్న, ముడికే శ్రీనివాస్, సందవేణి నర్సయ్య యాదవ్, పోచమల్లు, మల్లేశ్, ఆయా మండలాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

## తనిఖీలు ముమ్మరం

బాసర, నవంబరు 5 : ఎన్నికల నేపథ్యంలో పోలీసులు మహారాష్ట్ర సరిహద్దులో తనిఖీలు ముమ్మరం చేశారు. ధర్మాబాద్ లాబ్ధి గ్రామ సరిహద్దులో తనిఖీలు విస్తృతంగా చేపడుతున్నారు. బీఎస్ఎఫ్ సీఐ వినోద్‌కుమార్ ఆదివారం వాహనాలను తనిఖీ చేశారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించి అనుమతిం చారు. దూర ప్రయాణాలకు వెళ్లే వారు లావాదేవీ లను నిర్వహించే వారు వాహనాల్లో ప్రయాణించే వారు రూ. 50వేల కంటే ఎక్కువ ఉంటే ఎన్నికల కోడ్ నిబంధనల ప్రకారం సీజ్ చేస్తామని సీఐ హెచ్చరించారు. అక్రమ మద్య, డబ్బులు తరలిస్తే శాఖ పరమైన చర్యలు ఉంటాయన్నారు. ఎన్నికల నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు. పోలీసు సిబ్బంది ఉన్నారు.



వాహనాలను తనిఖీ చేస్తున్న బీఎస్ఎఫ్ సీఐ వినోద్‌కుమార్

## బాధితులకు అండగా ఉంటాం



పరామర్శిస్తున్న జాన్సన్‌నాయక్

కడెం, నవంబర్ 5 : చిన్నబెల్లాల్ గ్రామానికి చెందిన పెంద్రం మెహన్, ఆత్రం భీంరావు విద్యుత్ షాక్‌తో మృతి చెందడం బాధాకరమని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్ పేర్కొన్నారు. ఆదివారం ఖానాపూర్ దవాఖానలో మృతదేహాలను పరిశీలించి, బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు. బాధిత కుటుంబాలను ఆదుకుంటామని భరోసా కల్పిం చారు.